PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
# సందేశం టైమ్స్
నిజం దాగదు - వార్త ఆగదు
శనివారం 03-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :123 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

# జాతిపితకు ఘననివాళి

## గాంధీ జయంతి సందర్భంగా బాపూ ఘాట్‌లో నివాళులు.

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి నివాళులు.
- బాపూ ఘాట్‌లో డిజిటల్ మ్యూజియం ప్రారంభం.
- కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు.
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరు.
- మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.
- సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ హాజరు.
- పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ బాపూ ఘాట్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూ ఘాట్ లో డిజిటల్ మ్యూజియాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజరుద్దీన్ , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు వి హనుమంత రావు, ప్రభుత్వ విప్ లు అద్దంకి దయాకర్, రామచంద్ర నాయక్ , ఎంఎల్‌ఏలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఐఐఏసీలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

- మనసు పరిశుభ్రంగా ఉన్నప్పుడే నిజమైన స్వచ్ఛత

ప్రత్యేక ప్రచారం--6, 'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని వసంత్‌కుంజ్ ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ (ఐఐఏసీ) ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని 'ఏక్ పేడ్ మా కే నామ్' నినాదంతో అక్టోబర్ 1న చేపట్టిన ఈ కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) అర్జున్ రామ్ మేఘ్వాల్ నాయకత్వం వహించారు.

2లో

## ప్రపంచ వాణిజ్య వక్రీకరణల సవరణకు డబ్ల్యూటీఓ నిబంధనలే ప్రామాణికం

**జీ20 వాణిజ్య మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్**
**వెట్టిచాకిరి నిర్మూలనకు భారత్ కట్టుబడి ఉంది**
**ఆధారాలతో కూడిన వాణిజ్య చర్యలకే మద్దతు**




ప్రపంచ వాణిజ్యంలో ఏర్పడుతున్న వక్రీకరణలను సరిచేసేందుకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలకు అనుగుణమైన విధానాలనే అనుసరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రం మిల్వాకీలో జరిగిన జీ20 వాణిజ్య మంత్రుల సమావేశం ముగింపు రోజు ఆయన పాల్గొని పలు కీలక అంశాలపై ప్రసంగించారు.

2లో

# 40 ఏళ్లుగా మరసం కొనసాగడం కవుల నిబద్ధతకు నిదర్శనం

## మంజీరా రచయితల సంఘం మహాసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు



2లో

సంఘాన్ని ఏర్పాటు చేయడం సులువేనని, అయితే ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొంటూ 40 ఏళ్లుగా మంజీరా రచయితల సంఘం (మరసం) కొనసాగడం అందులోని కవుల నిబద్ధత, నిజాయితీకి నిదర్శనమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీశ్‌రావు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మరసం 40 వసంతాల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

మంజీరా రచయితల సంఘంతో తనకు రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వాల ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనా సంస్థ తన ప్రస్థానాన్ని కొనసాగించిందన్నారు. 1992 మద్యపాన నిషేధ ఉద్యమం, ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, గుట్కా నిషేధం తదితర ప్రజా, సామాజిక సమస్యలపై మరసం పోరాడిందని పేర్కొన్నారు.

**'నాగేటి సాలల్లో నా తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు**

తెలంగాణ ఉద్యమ తొలినాళ్లలో తెలంగాణ రచయితలు, మేధావులపై ఉన్న చిన్నచూపును నందిని సిద్ధారెడ్డి తెలంగాణ రచయితల వేదిక ద్వారా తిప్పికొట్టారని హరీశ్‌రావు అన్నారు. సిద్ధారెడ్డి రచించిన 'నాగేటి సాలల్లో నా తెలంగాణ' పాట ఉద్యమానికి కొత్త ఊపునిచ్చిందని, అమరులకు నివాళులర్పించే ఆయన పాటలు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. పదవులు, డబ్బు కంటే సిద్ధాంతానికే ప్రాధాన్యం ఇచ్చిన సిద్ధారెడ్డి, తనకు వచ్చిన అవకాశాలను సైతం వదులుకున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

- ఆర్టీసీ--మెట్రో ఉమ్మడి పాస్, 'వీవమఅషనెవ్' యాప్ ప్రారంభం
- 12 సంవత్సరాల తర్వాత ఆటో రిక్షా చార్జీల సవరణ చేస్తూ జీవో విడుదల
- మంత్రులకు డబ్బులు ఇచ్చి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ లు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కామన్ పాస్ ద్వారా రేపు బేగంపేట నుండి మెట్రోలో అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు

2లో




## పట్టాలెక్కనున్న మరో వందేభారత్ స్లీపర్.. ఏపీలో ఈ స్టేషన్ల మీదుగా!



2లో

## మియాపూర్‌లో యువ వైద్యురాలి అనుమానాస్పద మృతి



2లో

## శంషాబాద్‌లో ప్రయాణికుడి వీరంగం.. ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు యత్నం



హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అవుతున్న విమానంలో ఓ ప్రయాణికుడు వీరంగం సృష్టించారు. గురువారం అర్ధరాత్రి దాటాక ఇండిగో విమానం శంషాబాద్ నుంచి కడపకు బయలుదేరింది. విమానం టేకాఫ్ అవుతుండగా ఓ ప్రయాణికుడు ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయత్నించగా.. వెంటనే ఎయిర్‌లైన్స్ సిబ్బంది అప్రమత్తమై అతడిని పట్టుకున్నారు. అనంతరం ఆర్‌జీఐఏ పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదైంది. ఈ ఘటనతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.

# దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారు: బండి సంజయ్



2లో

జమ్మికుంట: దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్‌లో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వారసత్వ రాజకీయాలకు మహాత్మా గాంధీ వ్యతిరేకమని, గాంధీ అసలైన వారసుడు ప్రధాని నరేంద్ర మోదీ, భాజపానే అన్నారు. ప్రస్తుతం ఉన్న ఇటలీ నేషనల్ కాంగ్రెస్ డూప్లికేట్ గాంధీ కుటుంబానిదేనని విమర్శించారు. రాబోయే రోజుల్లో గాంధీ వారసులుగా తెలంగాణ రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల పేరుతో హిందువులను చీల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# సంపాదకీయం

## పాన్ ఐఐటీ.. రాష్ట్ర భవిష్యత్తుకు ఇన్నోవేషన్ ఇంజిన్

ఒక రాష్ట్రాన్ని మార్చేది కేవలం భారీ పెట్టుబడులు కాదు. ఆ పెట్టుబడులకు దారితీసే ఆలోచనలు, ఆ ఆలోచనలను ఆవిష్కరణలుగా మలిచే పరిశోధన, ఆ ఆవిష్కరణలను పరిశ్రమలుగా తీర్చిదిద్దే సమర్థ వ్యవస్థ. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతున్న ప్రస్తుత సమయంలో ఒక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేది కేవలం సహజ వనరులు మాత్రమే కాదు.. జ్ఞానం, నైపుణ్యం, సాంకేతికత, ఆవిష్కరణ సామర్థ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో పాన్ ఐఐటీ వంటి మేధో వేదికకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

నేడు విజయవాడలో జరగనున్న పాన్ ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్ ఈ దిశగా ఒక ముఖ్యమైన ప్రయత్నం. దేశ విదేశాల్లో ఉన్న ఐఐటీ పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు, పాలసీ రూపకర్తలను ఒకే వేదికపైకి తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. వారి అనుభవం, పరిజ్ఞానం, పరిచయాలు, పెట్టుబడి సామర్థ్యాన్ని ఏపీ అభివృద్ధికి అనుసంధానం చేయడం ద్వారా కొత్త అవకాశాలను సృష్టించవచ్చు.

అమెరికాలో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం చుట్టూ ఏర్పడిన పరిశోధన, పరిశ్రమ వాతావరణం సిలికాన్ వ్యాలీకి బలమైన పునాది వేసింది. జర్మనీలోని ఫ్రాన్‌హోఫర్ సంస్థలు పరిశోధనను పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేసి సాంకేతికతను వాణిజ్యీకరణ దిశగా తీసుకెళ్తున్నాయి. ఇజ్రాయెల్ స్టార్టప్ వ్యవస్థ, సింగపూర్ పరిశోధన-- పరిశ్రమ అనుసంధానం, తైవాన్ సెమీకండక్టర్ పర్యావరణం కూడా నాలెడ్జ్ ఆర్థిక శక్తిగా ఎలా మారుతుందో చూపిస్తున్నాయి.

ఈ నమూనాల నుంచి రాష్ట్రం నేర్చుకోవాల్సిన ప్రధాన విషయం ఒక్కటే. ప్రతిభను ఒకచోట చేర్చడం మాత్రమే కాదు.. ఆ ప్రతిభను రాష్ట్రాభివృద్ధి అవసరాలతో అనుసంధానం చేయాలి. రాష్ట్రంలోని సమస్యలకు ఐఐటీలు, పరిశోధన సంస్థలు, పరిశ్రమలు కలిసి పరిష్కారాలు చూపే విధానం రావాలి. కొత్త ఆలోచనలు ప్రోటోటైప్‌లుగా మారాలి. ప్రోటోటైప్‌లు స్టార్టప్‌లుగా మారాలి. స్టార్టప్‌లకు పెట్టుబడులు రావాలి. అవి పరిశ్రమలుగా ఎదిగి ఉపాధి కల్పించాలి. ఆ ఉపాధి, ఉత్పాదకత చివరకు... రాష్ట్ర ఆర్థిక వృద్ధికి బాట వేయాలి అనే వ్యవస్థ రాష్ట్రంలో ఏర్పడాలి. ఇదే నిజమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్.

దేశం కూడా ఇదే దిశగా అడుగులు వేస్తోంది. ఇండియా ఏఐ మిషన్, నేషనల్ క్వాంటమ్ మిషన్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ వంటి కార్యక్రమాల ద్వారా కృత్రిమ మేధస్సు, క్వాంటమ్, డీప్‌టెక్, రోబోటిక్స్, సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ, మెడికల్ డివైజెస్ వంటి రంగాల్లో పరిశోధన, ప్రైవేట్ పెట్టుబడులకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ జాతీయ అవకాశాలను రాష్ట్ర అవసరాలతో అనుసంధానం చేసుకోవడం కీలకం. ఈ నేపథ్యంలో అమరావతిలో ఏఐ, క్వాంటమ్ రంగాలకు ప్రత్యేక యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు ఎన్ఐఈఎల్ఐటీ, రాష్ట్రం మధ్య జరిగిన ఒప్పందం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ఏఐ/ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ హార్డ్‌వేర్, ఏఐ--క్వాంటమ్ రీసెర్చ్, ఇండస్ట్రీ లింక్డ్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, డీప్‌టెక్ ఇంక్యుబేషన్ వంటి రంగాలను ఒకే పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా ఉంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఐబీఎంతో భాగస్వామ్యం, క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక వసతుల ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలు కూడా ఈ దిశలోనే ఉన్నాయి.

అయితే ఇలాంటి ప్రాజెక్టులు, సంస్థలు ఏర్పడితేనే సరిపోదు. వాటి చుట్టూ పరిశోధన, పెట్టుబడి, పరిశ్రమ, స్టార్టప్ వ్యవస్థ ఏర్పడాలి. ఒక ఆలోచనకు నిధులు దొరకాలి. ఒక పరిశోధనకు పరిశ్రమ భాగస్వామ్యం కావాలి. ఒక స్టార్టప్‌కు మార్కెట్ దొరకాలి. ఒక విద్యార్థికి ప్రపంచస్థాయి మెంటార్ లభించాలి. ఒక పరిశ్రమకు అవసరమైన నైపుణ్యం రాష్ట్రంలోనే అందుబాటులో ఉండాలి.

అప్పుడే మేధస్సు ఆర్థిక విలువగా మారుతుంది. పాన్ ఐఐటీని ఈ మొత్తం వ్యవస్థకు

## దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారు: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

ఖైరతాబాద్‌లో 32 వేల మంది ముస్లింలు ఉంటే కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆ పార్టీ నాయకులంటున్నారని, 2 లక్షల పైగా హిందువుల ఓట్లు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాకారం అవుతుందన్నారు.

## మియాపూర్‌లో యువ వైద్యురాలి అనుమానాస్పద మృతి

మొదటిపేజీ తరువాయి

మియాపూర్(హైదరాబాద్): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హాఫీజ్ పేటలో ఓ యువ వైద్యురాలు (27) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మూడు రోజుల క్రితం ఆమె వరంగల్ నుంచి స్నేహితుడితో కలిసి వచ్చి ఆదిత్య నగర్‌లోని ప్రైవేట్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో బస చేశారు. కుటుంబ సభ్యులకు అందుబాటులో లేకపోవడంతో ఆందోళన చెందిన ఆమె తల్లిదండ్రులు శుక్రవారం.. ఫోన్ లొకేషన్ ఆధారంగా మియాపూర్ పోలీసులను సంప్రదించారు. వెంటనే స్పందించిన మియాపూర్ పోలీసులు సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను గుర్తించి.. పరిశీలించగా అప్పటికే ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆమెతో పాటు వచ్చిన యువకుడు పరారీలో ఉన్నట్లు సీఐ జయరాం తెలిపారు. సంగారెడ్డికి చెందిన యువ వైద్యురాలు.. మహబూబ్‌నగర్‌లో వైద్య విద్య పూర్తి చేసుకుని.. వరంగల్‌లో ఇటీవలే పీడియాట్రిషన్ విభాగంలో పీజీ పూర్తి చేశారు.

## పట్టాలెక్కనున్న మరో వందేభారత్ స్లీపర్.. ఏపీలో ఈ స్టేషన్ల మీదుగా!

మొదటిపేజీ తరువాయి

సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికుల కోసం ఉద్దేశించిన వందేభారత్ స్లీపర్ రైలు మరో మార్గంలో త్వరలో అందుబాటులోకి రానుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి, టెక్నాలజీ రాజధానిగా గుర్తింపు పొందిన బెంగళూరు మధ్య రెండో వందేభారత్ స్లీపర్ రైలు సేవలందించనుంది. దసరా కానుకగా ఈ రైలు సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కొత్త రైలుకు రైల్వే బోర్డు ఆమోదం తెలపగా.. ప్రారంభ తేదీపై త్వరలోనే స్పష్టత రానుంది.

ముంబయి- బెంగళూరు వందేభారత్ స్లీపర్ రైలు వారానికి ఆరు రోజులు నడవనుంది. బెంగళూరు నుంచి సోమవారం మినహా, ముంబయి నుంచి మంగళవారం మినహా ఈ రైలు ప్రయాణికులకు సేవలందించనుంది. ప్రతి రోజూ రాత్రి 10 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు ముంబయి చేరుకుంటుంది. ముంబయి నుంచి రాత్రి 10.30 గంటలకు బయల్దేరే ఈ స్లీపర్ రైలు మరుసటి రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు బెంగళూరు చేరుతుంది. మొత్తం 16 గంటల సమయం పడుతుంది.

ఆగే స్టేషన్లు ఇవే: బెంగళూరు -ముంబయి వందేభారత్ స్లీపర్ రైలు మార్గమధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో ఆగుతుంది. వీటితో పాటు రాయచూర్, కలబురగి, సోలాపూర్, పుణె, కల్యాణ్ స్టేషన్లలో హాల్ట్ ఉంటుంది. ప్రస్తుతం ముంబయి- బెంగళూరు నగరాల మధ్య ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా.. దాదాపు 22 గంటల ప్రయాణ సమయం పడుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలు ఈ ఏడాది జనవరిలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే.

## ప్రపంచ వాణిజ్య వక్రీకరణల సవరణకు డబ్ల్యూటీఓ నిబంధనలే ప్రామాణికం

మొదటిపేజీ తరువాయి

నిర్మాణాత్మక అదనపు ఉత్పత్తి సామర్థ్యం, ఉత్పాదకత, మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్ఎన్) సూత్రం ఆధునికీకరణ, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో వెట్టిచాకిరి నిర్మూలన తదితర అంశాలపై జరిగిన సమావేశాల్లో పీయూష్ గోయల్ భారత్ వైఖరిని వివరించారు.

**భారత్‌లో అదనపు ఉత్పత్తి సామర్థ్యం లేదు**

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ భారత్‌దేనని పీయూష్ గోయల్ తెలిపారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల అవసరాలే భారత్ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన చోదకశక్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉత్పత్తుల రూపకల్పన నుంచి తుది తయారీ వరకు సమగ్ర విలువ ఆధారిత వ్యవస్థలను భారత్ అభివృద్ధి చేస్తోందన్నారు. భారత్ ఉత్పాదక సామర్థ్యం దేశీయ అవసరాలతోపాటు ప్రపంచ అవసరాలను కూడా తీర్చుతోందని చెప్పారు. జీ20 అధ్యక్ష దేశం గుర్తించిన రంగాల్లో భారత్‌కు నిర్మాణాత్మక అదనపు ఉత్పత్తి సామర్థ్యం లేదని స్పష్టం చేశారు.

**డంపింగ్‌పై డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారమే చర్యలు**

కొన్ని దేశాలు తమ పరిశ్రమలకు అందిస్తున్న వాణిజ్య వక్రీకరణ ప్రోత్సాహకాల కారణంగా డంపింగ్, దోపిడీ ధరల విధానం పెరుగుతోందన్న ఆందోళనలను భారత్ కూడా పంచుకుంటోందని మంత్రి తెలిపారు. ఇటువంటి సమస్యలను సాక్ష్యాధారాల ఆధారంగా, న్యాయ సమీక్షకు లోబడి యాంటీ డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాల వంటి డబ్ల్యూటీఓ అనుమతించిన చర్యలతోనే పరిష్కరించాలని సూచించారు. పారిశ్రామిక సామర్థ్యం కలిగి ఉండటమే సమస్య కాదని, రహస్య రాయితీలు, ప్రభుత్వ మద్దతుతో ఉత్పత్తి కొన్ని ప్రాంతాల్లోనే కేంద్రీకృతమైనప్పుడు వక్రీకరణలు ఏర్పడతాయని చెప్పారు. ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను విస్తరించడం సముచితమైన లక్ష్యమే అయినప్పటికీ, డబ్ల్యూటీఓ నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు దానిని సాకుగా చూపకూడదన్నారు. అభివృద్ధి చెందిన దేశాల సర్దుబాటు భారాన్ని వర్ధమాన దేశాలపై మోపకూడదని స్పష్టం చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వర్ధమాన దేశాలకు అవసరమైన విధానపరమైన స్వేచ్ఛను కొనసాగించాలని కోరారు.

**ఎంఎఫ్ఎన్ సూత్రాన్ని పరిరక్షించాలి**

జీ20 దేశాలతో భారత్ వాణిజ్యం పారదర్శకమైన, వివక్షరహితమైన, నిబంధనల ఆధారిత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థపై ఆధారపడి ఉందని పీయూష్ గోయల్ తెలిపారు. చిన్న వ్యాపారితోపాటు అతిపెద్ద వ్యాపార సంస్థకూ సమాన నిబంధనలు వర్తించేలా చూడటంలో మోస్ట్ ఫేవర్డ్ నేషన్ విధానం కీలకమన్నారు. డబ్ల్యూటీఓ నిర్ణయాల్లో ఏకాభిప్రాయ విధానమే ప్రధానంగా కొనసాగాలని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలతో సమాన స్థాయికి చేరేందుకు వర్ధమాన దేశాలకు ప్రత్యేక, భిన్నమైన ప్రాధాన్య నిబంధనలను కొనసాగించాలన్నారు. రెండు అంచెల వివాద పరిష్కార వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు.

**వెట్టిచాకిరి నిర్మూలనకు సంపూర్ణ కట్టుబాటు**

అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో వెట్టిచాకిరిని నిర్మూలించేందుకు భారత్ సంపూర్ణంగా, బేషరతుగా కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 వెట్టిచాకిరిని నిషేధిస్తోందని, ఈ ప్రాథమిక హక్కును సుప్రీంకోర్టు ద్వారా అమలు చేయవచ్చని గుర్తుచేశారు. అంతర్జాతీయ కార్మిక సంస్థకు చెందిన 29, 105 ఒప్పందాలను భారత్ ఆమోదించిందన్నారు. వెట్టిచాకిరితో తయారైన వస్తువుల దిగుమతులను నిషేధిస్తూ 2026 జూలైలో విదేశీ వాణిజ్య విధానాన్ని సవరించినట్లు తెలిపారు.

సరిహద్దుల వద్ద తీసుకునే వాణిజ్య చర్యలు నిర్దిష్టమైన, ధ్రువీకరించగల ఆధారాలపైనే ఉండాలని స్పష్టం చేశారు. దేశాలు, ప్రాంతాలు లేదా పరిశ్రమలపై సాధారణ అనుమానాలతో చర్యలు తీసుకోకూడదన్నారు. న్యాయబద్ధమైన విచారణ ప్రక్రియతోపాటు డబ్ల్యూటీఓ నిబంధనలను తప్పనిసరిగా గౌరవించాలని సూచించారు.

కార్మిక ప్రమాణాలకు సంబంధించి అంతర్జాతీయ కార్మిక సంస్థే సమర్థమైన, సార్వత్రిక త్రైపాక్షిక సంస్థ అని పేర్కొన్నారు. వెట్టిచాకిరి నిర్మూలనకు సంబంధించిన ఉత్తమ విధానాలను జీ20 దేశాలు స్వచ్ఛందంగా పంచుకోవడానికి భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే సభ్య దేశాలపై పర్యవేక్షణ, కొత్త బాధ్యతల విధింపు లేదా ఏకపక్ష వాణిజ్య చర్యలకు సమాచారాన్ని వినియోగించడం వంటి వాటికి అంగీకరించబోమన్నారు.

**వర్ధమాన దేశాల ప్రయోజనాలు కాపాడాలి**

డబ్ల్యూటీఓ కేంద్రంగా నిబంధనల ఆధారిత, న్యాయమైన, సమానమైన, వివక్షరహితమైన, పారదర్శకమైన, స్వేచ్ఛాయుతమైన, సమగ్ర బహుళపక్ష వాణిజ్య వ్యవస్థకు భారత్ కట్టుబడి ఉందని పీయూష్ గోయల్ పునరుద్ఘాటించారు. వర్ధమాన దేశాలు అభివృద్ధి చెందడానికి, తమ ప్రజల ఆహార అవసరాలను తీర్చడానికి అవసరమైన విధానపరమైన స్వేచ్ఛను పరిరక్షించాలని కోరారు.

సమావేశ ఏర్పాట్లు, ఆతిథ్యం అందించిన అమెరికా జీ20 అధ్యక్ష బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమష్టిగా పరిష్కరించలేని అంశాలు, పరిష్కరించగల అంశాలకు అడ్డంకిగా మారకూడదన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో భారత్ సమావేశంలో పాల్గొని నాలుగు ప్రధాన అంశాలపై నిర్మాణాత్మక సూచనలు చేసినట్లు చెప్పారు. 2027లో జీ20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న యునైటెడ్ కింగ్‌డమ్‌కు భారత్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రకటించారు.

సమావేశం సందర్భంగా ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, దక్షిణ కొరియా, కెనడా దేశాల వాణిజ్య మంత్రులతో పీయూష్ గోయల్ ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు.

## ఐఐఏసీలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

మొదటిపేజీ తరువాయి

శాసన విభాగం, న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి, ఐఐఏసీ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్ మణి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ.. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడంతోనే పరిశుభ్రత పూర్తికాదని, స్వచ్ఛమైన మనసు, మంచి ఆలోచనలు, సమాజం పట్ల బాధ్యతతోనే నిజమైన పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' ప్రజా ఉద్యమమని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మహాత్మా గాంధీ 1917లో చంపారన్‌లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి గుర్తుచేశారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సేవాభావం స్వతంత్ర, స్వావలంబన భారతదేశంపై గాంధీజీ దార్శనికతలో అంతర్భాగమని తెలిపారు. చంపారన్ ఉద్యమం మనకు నేర్పిన పాఠం నేటికీ ప్రాసంగికమని, స్వచ్ఛత అనేది కేవలం ప్రచారం మాత్రమే కాకుండా పరస్పర సహకారం, సమష్టి బాధ్యతతో కూడిన మహోన్నత లక్ష్యమని వివరించారు.

అందరి సమష్టి కృషితో ఐఐఏసీ ప్రపంచస్థాయి సమర్థవంతమైన, విశ్వసనీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. పారదర్శకత, క్రమశిక్షణ, సేవాభావాన్ని ఈ సంస్థ ప్రతిబింబించాలని సూచించారు.

డాక్టర్ రాజీవ్ మణి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, మానసిక పరిశుభ్రత ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. సంస్థలు స్థిరమైన పర్యావరణ విధానాలను అవలంబిస్తూ స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనకు తోడ్పడాలని కోరారు. అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి భారత్‌ను ప్రాధాన్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఐఐఏసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఐఐఏసీ సీఈఓ నవీన్ కుమార్ సింగ్ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధికి ఐఐఏసీ కట్టుబడి ఉందని వెల్లడించారు. పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పచ్చదనం, స్థిరమైన పర్యావరణాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

## 40 ఏళ్లుగా మరసం కొనసాగడం కవుల నిబద్ధతకు నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమంలో దేశపతి శ్రీనివాస్, దేవి ప్రసాద్ వంటి వారు కీలకంగా పనిచేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. సకల జనుల సమ్మె వెనుక దేవి ప్రసాద్ వ్యూహం, ప్రధాన కార్యదర్శిగా ఆయన పోషించిన పాత్ర ముఖ్యమైనదన్నారు.

మంజీరాను జీవనదిగా మార్చాం

ఉమ్మడి రాష్ట్రంలో మంజీరా నదిపై నీటిని వినియోగించుకునేందుకు అనేక ఆంక్షలు ఉండేవని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మంజీరాపై అనేక చెక్‌డ్యాంలు నిర్మించడంతో మెదక్ జిల్లాకు సాగునీటి ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సాహిత్య అకాడమీని పునరుద్ధరించి, నందిని సిద్ధారెడ్డిని తొలి చైర్మన్‌గా నియమించిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించామని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాహిత్య అకాడమీకి చైర్మన్‌ను నియమించలేదని ఆయన విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర పండుగలుగా బతుకమ్మ, బోనాలకు గుర్తింపు లభించిందని, జయశంకర్, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య వంటి మహనీయులకు తగిన గౌరవం దక్కిందని అన్నారు. సుమారు 550 మంది కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

పుస్తక పఠనాన్ని పెంచాలి

డిజిటల్ యుగంలో పిల్లల్లో పుస్తక పఠనం తగ్గిపోతోందని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా కవితలు, పుస్తకాలు రూపొందించే పరిస్థితి వచ్చినప్పటికీ.. కవి తన అనుభవం, భావోద్వేగాలతో గుండెల్లోంచి రాసే సాహిత్యానికి ఉన్న జీవత్వం, నిజాయితీకి ఏఐ ప్రత్యామ్నాయం కాదన్నారు.

రాబోయే తరాలకు తెలంగాణ ఉద్యమం, ప్రజా పోరాటాల చరిత్రను అందించడంలో పుస్తకాలు కీలకమని, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా కవిత, పాటలు ఆయుధాలుగా పనిచేస్తాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. సాహిత్యాన్ని, కవులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని అన్నారు.

మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు కే. రంగాచారి అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రముఖ కవి, రచయిత నాళేశ్వరం శంకరం, ప్రముఖ జర్నలిస్టు కే. అంజయ్య, ప్రముఖ కవి అల్లాజిపూర్ కిషన్, ఎన్. భగవాన్ రెడ్డి, జి. తిరుపతిరెడ్డి, తోట అశోక్ తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

మొదటిపేజీ తరువాయి

ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, సమగ్రంగా, ప్రయాణికులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది., టీజీఎస్ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సంయుక్తంగా ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్, 'వీవమఅఎనెవ్' మొబైల్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కామన్ పాస్, వీవమఅఎనెవ్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్‌లను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే పాస్‌తో ఆర్టీసీ -మెట్రో ప్రయాణం

హైదరాబాద్‌లో ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్లను వినియోగిస్తున్న నేపథ్యంలో రెండు ప్రజా రవాణా వ్యవస్థలను అనుసంధానం చేస్తూ కామన్ పాస్‌ను ప్రవేశపెట్టారు. ఈ పాస్‌తో ఓఆర్ఆర్ పరిధిలో నడిచే టీజీఎస్ఆర్టీసీ సిటీ బస్సుల్లో (పుష్పక్ మినహా), మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. కామన్ పాస్‌లు అన్ని మెట్రో స్టేషన్లలో అందుబాటులో ఉంటాయి. మొదటిసారి కార్డు తీసుకునేటప్పుడు రూ.100 డిపాజిట్ చెల్లించాలి. కార్డును తిరిగి అప్పగించినప్పుడు ఆ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు.

కామన్ పాస్ ధరలు:

- రోజువారీ పాస్ - రూ.400
- మెట్రో - రూ.300
- ఆర్టీసీ - రూ.100
- నెలవారీ పాస్ - రూ. 8,500
- మెట్రో - రూ.7,000
- ఆర్టీసీ - రూ.1,500

ఈ కామన్ పాస్ ద్వారా మెట్రో స్టేషన్ల నుంచి నివాస, వాణిజ్య ప్రాంతాలకు లాస్ట్ మైల్ కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ప్రజా రవాణా వినియోగం పెరగడం ద్వారా ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గించేందుకు కూడా ఇది దోహదపడుతుంది.

వీవమఅఎనెవ్' యాప్‌తో డిజిటల్ ప్రయాణం

సిటీ బస్సు ప్రయాణికుల కోసం టీజీఎస్ఆర్టీసీ 'వీవమఅఎనెవ్' మొబైల్ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

- మొబైల్‌లోనే బస్ టికెట్లు కొనుగోలు చేయవచ్చు
- బోర్డింగ్ పాయింట్, గమ్యస్థానాన్ని ఎంచుకోవచ్చు
- ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయవచ్చు.
- డైనమిక్ ఇు= కోడ్‌తో డిజిటల్ టికెట్ పొందవచ్చు
- రోజువారీ, వారపు, నెలవారీ పాస్‌లను పొందవచ్చు.
- ?దీంతో కాగితపు టికెట్ల అవసరం తగ్గడంతో పాటు నగదు, చిల్లర సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రయాణికుల సమయం కూడా ఆదా అవుతుంది.

రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్

రోజువారీ ప్రయాణికుల సౌకర్యార్థం రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్ను ప్రారంభించారు. వీవమఅఎనెవ్ యాప్ ద్వారా ఈ పాస్‌ను కొనుగోలు చేసుకోవచ్చు. డైనమిక్ఇు= కోడ్‌తో కూడిన పాస్‌ను బస్సులో సులభంగా వినియోగించుకోవచ్చు. పాస్ గడువు పూర్తయిన తర్వాత యాప్ ద్వారానే రెన్యూవల్ చేసుకునే సదుపాయం కల్పించారు.

మంత్రులతో కలిసి కామన్ పాస్ ప్రయాణం

కామన్ పాస్ విధానాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా రాష్ట్ర మంత్రుల కోసం వన్‌డే కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించి, అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆటో రిక్షా చార్జీల సవరణ

ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా కీలక భాగస్వామిగా గుర్తిస్తూ ప్రభుత్వం 12 ఏళ్లుగా తర్వాత ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటో రిక్షా చార్జీలను సవరించింది. గతంలో 14.02.2014న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన +.ా.వీం.చీశీ.20 ప్రకారం అమల్లో ఉన్న చార్జీలను తాజాగా సవరించారు.

సవరించిన ఆటో చార్జీలు

- మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస చార్జీ: రూ.30
- ప్రతి తదుపరి కిలోమీటర్‌కు: రూ.14
- నిరీక్షణ చార్జీ: నిమిషానికి రూ.0.75
- అర్హత కలిగిన సామాను ప్యాకేజీ చార్జీ: రూ.0.50
- గరిష్ఠ సామాను పరిమితి: 100 కిలోలు
- రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు సాధారణ చార్జీకి 1.5 రెట్లు

ఆటో డ్రైవర్ల జీవనోపాధి, పెరిగిన నిర్వహణ వ్యయాలు, ప్రయాణికుల ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ ఈ చార్జీల సవరణ చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

**ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు**

ఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలు, జీవనోపాధి, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలిలి

ఆర్టీసీకి ప్రస్తుతం నెలకు రూ.300 కోట్లు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అదనంగా మరో రూ.50 కోట్లు కలిపి నెలకు మొత్తం రూ.350 కోట్లు విడుదల చేసి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం ద్వారా ఆర్టీసీపై పెరిగిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గుతాయని తెలిపారు. ఫస్ట్ మైల్ - లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి

# పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

**మెదక్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**
దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లను పరిష్కరించాలని ఐజేయూ పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో డిమాండ్స్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఏఓ యూనుస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నామని తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, ఆధునిక యుగానికి అనుగుణంగా మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించి విధానపరమైన సిఫార్సులు రూపొందించాలని కోరారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పత్రికా రంగం ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పనిచేస్తోందని, స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమన్నారు. పాత్రికేయులు శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు నిర్భయంగా విధులు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన స్వతంత్ర జాతీయ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. గతంలో హామీ ఇచ్చిన ప్రత్యేక రక్షణలను పునరుద్ధరించాలని,



ముద్రణ, ప్రసార, డిజిటల్ మీడియా సిబ్బందికి ద్రవ్యోల్బణానికి అనుగుణంగా న్యాయమైన వేతనాలను సిఫార్సు చేసేందుకు కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించి క్యాష్‌లెస్ వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి. శ్రీనివాస్ శర్మ, ఐజేయూ సభ్యులు శ్రీనివాస్ మిన్పూర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బొందుగుల నాగరాజు, ప్రెస్ క్లబ్ కోశాధికారి అశోక్, గౌరవ సలహాదారులు ఫారూక్ హుస్సేన్, శ్రీధర్, హరినాథ్, గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు రమేష్ గౌడ్, నగేష్, శివచరణ్, రాము పటేరి, ప్రకాష్, రామకృష్ణ గౌడ్, కృష్ణ గౌడ్, రాజశేఖర్, బోనగిరి చంద్రశేఖర్, గోవర్ధన్ రెడ్డి, చింతల రమేష్, ఖయ్యూం, యూసుఫ్ అలీ, సఫ్దర్, హమీద్, నరేందర్, నర్సింహులు, సత్యనారాయణ, బైరవరెడ్డి, రాంచందర్ రెడ్డి, గిరి, శ్రీహరి గౌడ్, కార్తీక్, సాయి, ఆంజనేయులు గౌడ్, సుభాష్, రాఘవులు, జనార్దన్, రఘు, స్వాగత్ రాజు, శ్రీను, రాజశేఖర్, అల్లాడి శేఖర్, లక్ష్మీనారాయణ, మురళీధర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోతులబొగుడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వట్పల్లి మండలం అక్టోబర్ 03 సందేశం టైమ్స్ ప్రతినిధి**



వట్పల్లి మండలం పరిధిలో ని పోతులబొగుడ గ్రామంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజనాల విశ్వాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబీబ్, రేషన్ డీలర్ విజయ్, ఉప సర్పంచ్ దత్తు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంటయ్య, నాగరాజు, చీూఖ× మండల అధ్యక్షులు బగ్గీ రుక్మోద్దీన్, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ రేషన్ సేవలు మరింత సులభంగా అందనున్నాయని నాయకులు తెలిపారు.

## జోగిపేటలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**జోగిపేట, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జోగిపేట పట్టణంలోని చారిత్రక కట్టడం మధ్యరంగం (క్లాక్ టవర్)లోని పాలరాతి మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, సార శ్రీధర్, బిర్ల శంకర్, కరుణాకర్, సటికే రాజు, ఆకుల శంకర్, పల్లె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. గ్రామ స్వరాజ్యమే దేశానికి వెన్నుముక అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. బాపూజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని, గాంధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# సంగారెడ్డి జిల్లాలో NCDC-SPOT బృందం పర్యటన

**సంగారెడ్డి, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (చీజణజ) ఆధ్వర్యంలోని స్టేట్ పబ్లిక్ హెల్త్ అబ్జర్వర్ టీమ్ (ూూ) సంగారెడ్డి జిల్లాలో పర్యటించి ప్రజారోగ్యానికి సంబంధించిన తొమ్మిది ముఖ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించింది. చీజణజ కన్సల్టెంట్ డా. శ్యామ్ (న్యూఢిల్లీ) నేతృత్వంలోని బృందంలో ×ఱూకు చెందిన డా. రాజనీ, డా. మనోహర్ రెడ్డి, డా. జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బృందం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితా దేవితో సమావేశమై పర్యటన ఉద్దేశ్యం, కార్యక్రమాల అమలు, సంబంధిత అంశాలపై చర్చించింది. ూూ బృందం నేషనల్ రేబీస్ కంట్రోల్ ప్రోగ్రామ్ (చీ=జూ), స్నేక్ బైట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్, వన్ హెల్త్ ప్రోగ్రామ్, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ూవీ=), నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్, లెప్టోస్పిరోసిస్ కంట్రోల్ ప్రోగ్రామ్, వైరల్ డిసీజ్ ప్రోగ్రామ్ (ఎఱూ), ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (×ఱూ) కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, వ్యాధుల నిఘా, నివేదికల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించింది. జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తీరుపై యన్ సీడీసీ కన్సల్టెంట్ డా. శ్యామ్ సానుకూల అభిప్రాయం వ్యక్తం చేసి, కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు నిరంతర పర్యవేక్షణ, సమన్వయం, వ్యాధి నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఐవీడనూ డా. కె. లలితా దేవి మాట్లాడుతూ చీజణజ సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, వ్యాధుల నియంత్రణ, నివారణకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ×ఱూ మరియు సంబంధిత కార్యక్రమాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హద్నూర్ సీఐగా ఎం. నర్సింహులు బాధ్యతల స్వీకరణ

**హద్నూర్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్):**



జహీరాబాద్ రూరల్ సీఐగా ఎం. నర్సింహులు శుక్రవారం ఉదయం న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్‌లోని సీఐ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఇప్పటివరకు మహబూబ్‌నగర్ జిల్లాలో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై జహీరాబాద్ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన సీఐకు శుభాకాంక్షలు తెలిపారు.

# అమిత్ షా పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

**మెదక్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**
కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న మెదక్ జిల్లా బ్రహ్మణపల్లిలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పర్యటనకు సంబంధించిన భద్రతా ప్రణాళిక, బందోబస్తు, పర్యటన రూట్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. పర్యటన రూట్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ మళ్లింపులు, వీఐపీల రాకపోకలు, అత్యవసర వైద్య సేవలు, రహదారుల పరిస్థితి తదితర అంశాలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు






ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, రూట్ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, వీఐపీ రాకపోకలు, ప్రజల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేసి, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఫుడ్ సేఫ్టీ, ఆర్అండ్‌బీ, ఐఎస్‌డబ్ల్యూ, సీఆర్‌పీఎఫ్ తదితర శాఖలు తమ పరిధిలోని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేసి పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. శాఖల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండాలని, పర్యటనకు సంబంధించిన ప్రతి అంశంపై పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర హోంమంత్రి పర్యటన సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ స్పష్టం చేశారు.

## హద్నూర్ సీఐ జక్కుల హనుమంతు బదిలీ

**హద్నూర్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్):**
జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి (సీఐ) జక్కుల హనుమంతు బదిలీ అయ్యారు. జిల్లా పోలీస్ బాస్ ఉత్తర్వుల మేరకు ఆయన హైదరాబాద్‌కు వేటింగ్‌లో బదిలీ అయ్యారు. జహీరాబాద్ రూరల్ పరిధిలో గత రెండున్నర సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించిన జక్కుల హనుమంతు బదిలీపై వెళ్లారు.



# మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళులు...

అక్టోబర్ 03(సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్)



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలను, అహింసా మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమానికి ఆయన చేసిన కృషిని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలు, సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, సునీల్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, చీల మలన్న మాజీ జడ్పిటిసి పాండు, కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ నందం, మాజీ కౌన్సిలర్ విష్ణు , శ్రవణ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని మహాత్మాగాంధీకి నివాళులర్పించారు.

# చౌటకూర్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




చౌటకూర్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్) చౌటకూర్
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని చౌటకూర్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌటకూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో కే. శంకర్, గ్రామ సర్పంచ్ పర్కాల రాంరెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, అహింసా మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన సందేశం టైమ్స్ రిపోర్టర్

చౌటకూర్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్) చౌటకూర్
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని ఉమ్మడి పుల్కల్ మండల ఎస్సైని సందేశం టైమ్స్ చౌటకూర్ మండల రిపోర్టర్ డి. రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మండలంలో ప్రజా సమస్యలు, శాంతిభద్రతలు, పోలీస్ శాఖకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

చింతకాని, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ చింతకాని ప్రతినిధి):
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జిల్లా కార్యవర్గ సభ్యులు గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం చింతకాని టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో స్థానిక సెంటర్‌లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గార్లపాటి రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్యం, సంక్షేమ పథకాలు తదితర సౌకర్యాలు కల్పించేందుకు



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ, వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మండల బాధ్యులు పెరిక నాగేశ్వరరావు, మంద శివ, అలవాల వెంకట నరసయ్య, చిట్టూరి నరేష్, అంబటి శాంతయ్య, తూము నరసింహారావు, గండారపు రామారావు, జొన్నలగడ్డ మల్లేశ్వరి, గడ్డం విజయ్, వేర్పుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బోడమట్పల్లిలో VB-G RAM G పథకంపై ప్రత్యేక గ్రామసభ

మెదక్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:
గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని బోడమట్పల్లి గ్రామంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు VB-G RAM G పథకంపై ప్రత్యేక గ్రామసభను గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎదీ–+ =ూవీ + పథకంపై విస్తృత అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, వాటి ద్వారా గ్రామానికి కలిగే ప్రయోజనాలు, 125 రోజుల పని దినాల కల్పన తదితర అంశాలను వివరించారు. అనంతరం గ్రామంలో చేపట్టాల్సిన పనులపై ప్రజలతో చర్చించారు. గ్రామంలోని సహజ వనరులు, ప్రస్తుత అవసరాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ పనులు, పంట కుంటలు, ఊట కుంటలు, డ్రెయిన్లు, సోక్‌పిట్లు, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు తదితర పనులను గుర్తించారు. అలాగే గ్రామంలో అవసరమైన ఇతర ఉపాధి హామీ పనులపై కూడా చర్చించారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న వనరులు, మౌలిక వసతులు, సమస్యలు, లేని సదుపాయాలు, భవిష్యత్తులో అవసరమైన మౌలిక వసతులను గుర్తించేందుకు గ్రామ ప్రస్తుత మ్యాప్‌ను ప్రజలకు వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రస్తుతం చేపట్టాల్సిన పనులు, భవిష్యత్‌లో అవసరమయ్యే పనులను ప్రాధాన్యత క్రమంలో



గుర్తించి ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక గ్రామసభలో గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ శెట్టి సురేష్):
అక్రమ మైనింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. వెలుగుమట్ల పార్కు సమీపంలోని ప్రైవేట్ వెంచర్ పట్టా భూముల్లో కొందరు వ్యక్తులు



అనుమతులు లేకుండా బరైటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించారని పేర్కొన్నారు. చిన్నచిన్న గుంతలు తవ్వి లభించిన బండరాళ్లను పగలగొట్టి చిప్పింగ్ చేసి ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని మినరల్ డీలర్లకు విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందన్నారు. మైనింగ్ అధికారులు, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్‌తో కలిసి అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి తవ్వకాల పరిమాణాలను నమోదు చేశారని తెలిపారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న పట్టాదారులు, బాధ్యులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేసినట్లు వెల్లడించారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేసి భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తవ్విన ఖనిజాన్ని కొనుగోలు చేసే మినరల్ డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.
11

# నారాయణఖేడ్‌లో ఉచిత మెగా వైద్య, మహా రక్తదాన శిబిరం

నారాయణఖేడ్, అక్టోబర్ 3
మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బాలాజీ అనురాధ హాస్పిటల్‌లో బాలాజీ అనురాధ హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు, వారు చూపిన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, వైద్య సలహాలు అందించడం ఎంతో ఉపయోగకరమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు రక్తదానం ఎంతో కీలకమని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలాజీ అనురాధ హాస్పిటల్ యాజమాన్యం, లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి



సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, బాలాజీ అనురాధ హాస్పిటల్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణంలో గాంధీ జయంతి వేడుకలు..

అక్టోబర్ 03(సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్)
జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నర్సాపూర్ పట్టణంలో ఆయన విగ్రహానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామంలో చెత్త బుట్టలను పంపిణీ చేసి, శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛతతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, మానవత్వం, సామాజిక న్యాయం వంటి మహోన్నత విలువలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. గాంధీజీ కలలు కన్న సమానత్వం, సామాజిక న్యాయం, శాంతి, సౌభ్రాతృత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేదలు, బలహీనవర్గాలు, అణగారిన ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయడమే మహాత్మా గాంధీకి మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి మేఘమాల, శ్రవణ్ కుమార్,కార్యదర్శి స్వాతి, నాయకులు,రాధకృష్ణ, రషీద్,సుధీర్ కుమార్, ఆంజనేయులు,నరేష్, సందీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

# మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం

సంగారెడ్డి, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీజీ అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సిబ్బంది తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

# నర్సాపూర్ చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

మెదక్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:
నర్సాపూర్ పట్టణంలోని రాయారావు చెరువులో దూకి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రదీప్ (30) గత నెల 29న తనకు ఆరోగ్యం బాగాలేదని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని ఫోన్‌కు కాల్ చేయగా స్పందించలేదు. మరుసటి రోజు మధ్యాహ్నం తన తమ్ముడి ఫోన్‌కు వాట్సాప్‌లో 'మిస్ యూ చింటూ.. స్వారీ రా' అంటూ సందేశం పంపడంతో పాటు లొకేషన్ షేర్ చేశాడు. దీంతో కుటుంబ సభ్యులు లొకేషన్ ఆధారంగా నర్సాపూర్ రాయారావు చెరువు వద్దకు వెళ్లి వెతికినా ప్రదీప్ ఆచూకీ లభించలేదు. కాగా శుక్రవారం చెరువులో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు, కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి పరిశీలించగా అది ప్రదీప్ మృతదేహంగా గుర్తించారు. తన కుమారుడు అనారోగ్యంతో పాటు కడుపునొప్పితో బాధపడుతూ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని, గతంలో కూడా ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చిన సందర్భం ఉందని, తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి దాడిగే నర్సింలు పోలీసులకు ఇచ్చిన



ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహకు దత్తగిరి మహారాజ్ ఆశ్రమం ఆహ్వానం

సంగారెడ్డి, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్):
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య సందర్భంగా నిర్వహించనున్న శ్రీ జ్యేష్ఠాదేవి సహిత శనైశ్చర స్వామివారి తైలాభిషేకం, యజ్ఞ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహను ఆశ్రమ నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీ వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, శ్రీ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి కార్యక్రమానికి హాజరై తైలాభిషేకం, యజ్ఞంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంరెడ్డి పాల్గొన్నారు.



# ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి బి. డేవిడ్)
ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్‌లో ఉన్న మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాలను అనుసరించి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు విశేషంగా



కృషి చేసిన మహోన్నత నాయకుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ జీవితం, ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. నేటి తరాలకు మహాత్మా గాంధీ చరిత్రను తెలియజేసే ఉద్దేశంతో ప్రతి గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో కూడా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, హమీద్, నాయకులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పార్ట్‌టైమ్ లెక్చరర్ పోస్టులు

హైదరాబాద్, అక్టోబర్ 3(సందేశం టైమ్స్):



హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (దీ=ూాఖ) పార్ట్‌టైమ్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 26 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొంది. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 7లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల ఎంపిక రాత పరీక్షలో 70 మార్కులు, ఇంటర్వ్యూలో 30 మార్కుల చొప్పున మొత్తం 100 మార్కుల ఆధారంగా చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పోస్టులు, విద్యార్హతలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు

# గాంధీజీ ఆశయాలను ఆచరించాలి





మెదక్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం గాంధీజీ చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమని, సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ప్రజాసేవలో నిస్వార్థంగా పనిచేయడం, విధి నిర్వహణలో నిజాయితీ, అంకితభావంతో వ్యవహరించడం ద్వారా గాంధీజీకి నిజమైన నివాళి అర్పించగలమని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో సీఐలు జార్జ్, రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గాంధీజీ దేశానికి ఆదర్శప్రాయుడు

రామచంద్రాపురం, అక్టోబర్ 3(సందేశం టైమ్స్)
సంగారెడ్డి జిల్లా రాంచంద్రపురం లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రామచంద్రాపురంలోని 112వ డివిజన్ ఎస్ఎన్ కాలనీలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీయూఎస్ మండల అధ్యక్షులు మహమ్మద్ అబు అలీ ఖురేషి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి ఆదర్శప్రాయుడని, సత్యం, అహింస మార్గాలను అనుసరించి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, ఐక్యత కోసం కృషి చేయాలని ఆయన కోరారు



# మెదక్ జిల్లాలో శ్రీనివాసరెడ్డి హఠాన్మరణం:ఉద్యోగుల్లో విషాదం

మెదక్ సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 3



మెదక్ జిల్లా, నిజాంపేట మండల విద్యాశాఖలో విషాదం చోటుచేసుకుంది. మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి శుక్రవారం అనూహ్యంగా గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ఆయన మృతితో విద్యాశాఖ ఉద్యోగులు, సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

# శర్మన్ కుంట గ్రామపంచాయతీలో గాంధీ జయంతి..

అక్టోబర్ 03(సందేశం టైమ్స్)

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం శర్మన్ కుంట గ్రామపంచాయతీ



ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉప సర్పంచ్, పాలక వర్గ సభ్యులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సర్పంచ్ తెలిపారు. శర్మన్ కుంట గ్రామపంచాయతీ ప్రజలందరికీ గాంధీ జయంతి శు భాకాంక్షలు తెలిపారు

# గాంధీజీ ఆశయాలు కొనసాగించాలి: నాగరాజ్

మెదక్ సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 3

మెదక్ నియోజకవర్గంలోని రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గూటా నాగరాజ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పోరాటాల వలనే దేశం సంపాదించుకున్నామని, గాంధీజీ అడుగుజాడలలో నడవాలని అన్నారు. సహనం, శాంతియుత ప్రజాస్వామిక



పోరాటం ద్వారా సామాజిక మార్పు సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా శుక్రవారం జాతిపితకు నివాళులు అర్పించి, ఆయన సత్యాగ్రహం, అహింస మార్గాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పాతర్లపాడులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




చింతకాని, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్)

చింతకాని ప్రతినిధి: గాంధీ జయంతిని పురస్కరించుకుని చింతకాని మండలం పాతర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి అందించిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింస, శాంతి, సేవాభావం వంటి విలువలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు, వెటర్నరీ శాఖ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు యువత, ఉద్యోగులు సిద్ధం కావాలి: లింగాల కమల్‌రాజు

ముదిగొండ/చింతకాని, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్) ఖమ్మం జిల్లా





ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత, ఉద్యోగులు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పాలని మాజీ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్‌రాజు అన్నారు. శుక్రవారం ముదిగొండ, చింతకాని మండలాల్లో నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కమల్‌రాజు కోరారు. కార్యక్రమంలో ముదిగొండ, చింతకాని మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించాలి






సంగారెడ్డి, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి):

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం గాంధీజీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ కీలక పాత్ర పోషించారని, అహింసా సిద్ధాంతానికి ఆయన మార్గదర్శకులని పేర్కొన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సామరస్య సూత్రాలు నేటి తరానికి కూడా మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ సిద్ధాంతాలను ఆచరిస్తే సమాజంలో శాంతి, ఐకమత్యం మరింత బలపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఏఆర్ డీఎస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐలు సురేష్ నాయక్, డానియెల్, రాజశేఖర్ రెడ్డి, వివిధ విభాగాలకు చెందిన డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీర్పు వచ్చే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నిక వద్దు

హైదరాబాద్, అక్టోబర్ 3(సందేశం టైమ్స్):




ఖైరతాబాద్ ఉపఎన్నిక వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఖైరతాబాద్ నుంచి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన దానం నాగేందర్ ఎన్నికను సవాల్ చేస్తూ పీ. విజయారెడ్డి 2024లో దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకు ఉపఎన్నిక నిర్వహించకూడదని హైకోర్టు సూచించింది. తన ఎన్నికల పిటిషన్‌లో దానం నాగేందర్ ఎన్నిక చెల్లదని తీర్పు వస్తే, రెండో స్థానంలో నిలిచిన తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఉంటుందని విజయారెడ్డి కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని ఆమె కోరారు. ఈ వాదనపై ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది ప్రాథమికంగా అంగీకారం తెలిపారు. దీంతో ఎలక్షన్ పిటిషన్‌పై తుది నిర్ణయం వెలువడే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయబోమని అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఈసీని ఆదేశించింది. ఈ వ్యవహారంపై తదుపరి విచారణను అక్టోబర్ 6కు వాయిదా వేసింది.

# ఉస్మాన్ నగర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి..**

**సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు..**

అక్టోబర్ 03(సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్)




మహాత్మా గాంధీజీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా తెల్లాపూర్ డివిజన్ ఉస్మాన్ నగర్ వార్డు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీజీ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు కావాలి రాములు, తలారి విష్ణు, అంతగిరిపల్లి శ్రీనివాస్, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోసానిపేట గ్రామం లో ఘనంగా దుర్గాభవాని మాత విగ్రహ ప్రతిష్టాపన 'కర్ర పూజ'

అందోల్ , సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 3
అందోల్ మండల్ పోసానిపేట గ్రామంలో మొదటిసారిగా శక్తి స్వరూపిణి శ్రీ దుర్గాభవాని మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్న నేపథ్యంలో, శుక్రవారం గ్రామస్తులు మరియు యువకుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కర్ర పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపిస్తూ జరిగిన ఈ వేడుకకు గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అందరి సహకారంతో ఏకగ్రీవంగా నిర్ణయించుకుని చేపట్టిన ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామంలో



పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ.. తమ గ్రామంలో ప్రథమ సారిగా దుర్గాభవాని మాత కొలువుదీరుతుండటం ఎంతో అదృష్టమని, అమ్మవారి ఆశీస్సులు గ్రామ



ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. రానున్న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

## అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన గ్రామ సర్పంచ్...

(అక్టోబర్ 03 సందేశం టైమ్స్)
శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం శర్నన్ కుంట గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి రేణుక రంగ్గాల్ గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పిల్లల హాజరు, కేంద్రాల పరిశు



భ్రత, మౌలిక సదుపాయాలు మరియు అంగన్వాడీ సేవలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్తుకు పునాది అని తెలిపారు

## చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా లకావత్ యాదగిరి నియామకం

సిద్దిపేట సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 3



సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ పరిధిలోని ధూళి?ట్ట మండలంలోని బెకల్ గ్రామపంచాయతీ పరిధి శివాలి తండాకు చెందిన లకావత్ యాదగిరి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా శుక్రవారం నియమితులయ్యారు. ఈ నియామకంపై ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని లకావత్ యాదగిరి తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# చౌటకూర్ మండలంలో చేయూత పెన్షన్ల దరఖాస్తుల పరిశీలన

చౌటకూర్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్)
చౌటకూర్ మండల రిపోర్టర్ డి. రమేష్:
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలో చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా మొత్తం 383 మంది చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించేందుకు అధికారులు ప్రత్యేకంగా వెరిఫికేషన్ అధికారులను నియమించారు. ఈ క్రమంలో శుక్రవారం తాడాన్‌పల్లి గ్రామపంచాయతీలో కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎంపీడీవో కే. శంకర్ పరిశీలించారు. వెరిఫికేషన్ అధికారి నాగసాయి దరఖాస్తుదారుల వివరాలను పరిశీలిస్తున్న తీరును ఆయన ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.



కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారి నాగసాయి, పంచాయతీ కార్యదర్శి సిద్ధమ్మ, గ్రామ సర్పంచ్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

సంగారెడ్డి, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి. అంజయ్య, కార్యదర్శి ఎం. మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, సహనం, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువలను ఆచరించి వాటి శక్తిని ప్రపంచానికి చాటారని, ఆయన జీవితం యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, గ్రంథాలయ సిబ్బంది, సీనియర్ సిటిజన్లు, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం

సంగారెడ్డి సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 3
సంగారెడ్డిలోని కోమల్ జనని హాస్పిటల్‌లో అరుదైన ఘటన సంగారెడ్డిలోని కోమల్ జనని హాస్పిటల్‌లో ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించడం విశేషంగా నిలిచింది. జనని హాస్పిటల్ డాక్టర్ కోమల్ జీత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వైద్యం అందించడంతో ముగ్గురు



పిల్లలు సురక్షితంగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లను ధైర్యంగా నిర్వహించిన ఆమెపై ప్రతి ఒక్కరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇద్దరు ఆడ శిశువులు, ఒక మగ శిశువు జన్మించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. తల్లి, ముగ్గురు శిశువులు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## నీటిని వృధా చేయొద్దు - భావితరాలకు జల వనరులు అందించాలి: మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి



మెదక్ జిల్లా, సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 03
మెదక్ జిల్లా నిజాంపేటలోని నందిగామంలో శుక్రవారం జలజీవన్ మిషన్ లో భాగంగా 'జల మహోత్సవం' నిర్వహించారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించి, భావితరాలకు జల వనరులను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి అన్నారు. సర్పంచ్ ఆకుల స్వప్న ఆధ్వర్యంలో గ్రామస్తులతో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏఈ బిక్షపతి నీటి వనరుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజిరెడ్డి, కార్యదర్శి యాదలక్ష్మి, నాయకులు ఆకుల రమేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నారాయణఖేడ్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్)



నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఉద్యోగులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింస సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలు, విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రికి చెందిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మహిళా కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.. స్వచ్ఛతా కార్యక్రమం



సిద్దిపేట సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 3
సిద్దిపేట జిల్లా, గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించాయి. వాలంటీర్లు గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన బోధించిన సత్యం, అహింస, సేవ, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి విలువలను జీవితంలో ఆచరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గాంధీజీ స్వచ్ఛతకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, కళాశాల ప్రాంగణంలో "నేను మారుతాను – నా పరిసరాలను మారుస్తాను" అనే నినాదంతో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు

## దివ్యాంగుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

మెదక్, అక్టోబర్ 3 (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:



దివ్యాంగుల హక్కులు, సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా దివ్యాంగుల తరఫున తన స్వరాన్ని వినిపించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్‌కు దివ్యాంగుల సంఘాల రాష్ట్ర నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజుగారు, ప్రీతం ×చీజగారు సంఘాల రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే పాయల శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగుల సమస్యలను ప్రజా వేదికపై ప్రస్తావించి, వారి హక్కులు, సంక్షేమం కోసం మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ అక్టోబర్ 03: టసందేశం టైమ్స్ఞ మెదక్ ప్రతినిధి



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసిఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్య కోసం మహాత్మా గాంధీ అహింస,సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకు వచ్చారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమనిపేర్కొన్నారు.గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజఅభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కలెక్టరేట్లోఏవోయునాస్మహాత్మాగాంధీచిత్రపటానికిపూలవ రాలలువేసిఘనంగానివాళులర్పించారు.దేశానికి మహాత్మాగాంధీచేసినసేవలనుకొనియాడారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ఏఓ,సిబ్బంది,తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకిఘనంగానివాళులర్పించారు

## పోసానిపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.. గ్రామ సభలో నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం!

అందోల్ సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 03




పోసానిపేట గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్ రాములు, వార్డ్ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ యం. నగేష్, గ్రామ సెక్రెటరీ షాజహాన్, అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభను నిర్వహించి, ఉపాధి హామీ (వి.బి.జి.రాంజీ) పథకం ద్వారా గ్రామంలో చేపట్టవలసిన కొత్త అభివృద్ధి పనులపై చర్చించి అనుకూలతలను కల్పించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

సందేశం టైమ్స్ ప్రతినిధి

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని కె.వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత--మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్యాల సరిత--మధుసూదన్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహింస, సత్యం మార్గాల్లో పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల సత్యనారాయణ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ దొంగతనం కేసును ఛేదించిన బాన్సువాడ పోలీసులు..

**- రూ.56 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం.. ఇద్దరు నిందితుల అరెస్ట్**

సందేశం టైమ్స్ ప్రతినిధి

బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీలో జరిగిన భారీ దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి ఆభరణాలు, రూ.9,700 నగదు, దొంగతనానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు.సెప్టెంబర్ 27న గౌలిగూడ కాలనీకి చెందిన చింతల భాస్కర్ తన భార్యతో కలిసి మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి కిరాణా దుకాణానికి వెళ్లారు. సాయంత్రం 6.30 గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. పై అంతస్తులోని బెడ్‌రూమ్ లాకర్‌ను తెరిచి బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ఇన్వర్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్పీ ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్ఐ శిరీష ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాల ద్వారా నిందితుల కదలికలను గుర్తించి నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో అక్టోబర్ 2న విశ్వసనీయ సమాచారం మేరకు బొగ్గుగుడిసె చౌరస్తా సమీపంలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో గౌలిగూడ కాలనీలో జరిగిన దొంగతనానికి తామే పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన బంగారం, వెండిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తున్నట్లు వెల్లడైంది.బాధితుడి ఇంటి పక్కనే నివాసం నిందితులు దండుగుల మైసయ్య ఏ మణికంఠ (25), దండుగుల ఎల్లయ్య ఏ రాజు (20) బంధువులు. ఏ1 మైసయ్య బాధితుడి ఇంటి పక్కనే నివాసం ఉండటంతో వారి రాకపోకలను కొంతకాలంగా గమనిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పులు తీర్చేందుకు డబ్బు అవసరం కావడంతో పథకం ప్రకారం ఇంటికి తాళం వేసి ఉన్న సమయంలో తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి ఆభరణాలు, నగదు చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఏ1 మైసయ్యపై గతంలోనే ఆరు ఇంటి దొంగతనం కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. వాటిలో నాలుగు బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో, రెండు గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నాయని పేర్కొన్నారు.స్వాధీనం



చేసుకున్న సొత్తు 31.2 తులాల బంగారు ఆభరణాలు 3 కిలోల వెండి ఆభరణాలు రూ.9,700 నగదుహీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ రెండు మొబైల్ ఫోన్లు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం బిచ్కుంద కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర తెలిపారు.కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి, టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్ఐ శిరీషతో పాటు క్రైమ్ టీం సిబ్బంది సాయికుమార్, పృథ్వీకుమార్, పాండురంగ, సుదర్శన్ రావు, రజిత, సీసీఎస్ సిబ్బంది మైసయ్య, జె. రవి, శ్రీనివాస్, స్వామిలను ఎస్పీ అభినందించారు.

# కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

**–గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర**

సందేశం టైమ్స్ ప్రతినిధి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకొని



ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమం వైపు ఏకతాటిపైకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్యం, ఐకమత్యం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.మహాత్మా గాంధీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సత్యం, అహింస, పరస్పర గౌరవం, సహనం వంటి విలువలను పాటించడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యం మరింత బలపడుతాయని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది కూడా గాంధీజీ బోధించిన శాంతి, సహనం, మానవతా విలువలను ఆదర్శంగా తీసుకొని విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నరసింహ రెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, ఏఆర్ డీఎస్పీ ఉదయ్ భాస్కర్, ఇన్‌స్పెక్టర్లు సంపత్, బి. నరహరి, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ స్ఫూర్తి తో బుల్లెట్ ట్రైన్ సాధించి తీరుతం

సందేశం టైమ్స్ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం లో బుల్లెట్ ట్రైన్ సాధన కొరకు చేస్తున్న పోరాటం లో భాగంగా రిలే నిరాహార దీక్షలు 50వ రోజుకు చేరుకుంది.ఈ రోజు మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన 50వ రోజు మౌన దీక్ష కార్యక్రమం దిగ్విజయం గా జరిగింది సాధన సమితి చైర్మన్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో అఖిల పక్షాల నాయకులు,ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు సూర్యాపేట గుండా బుల్లెట్ ట్రైన్ సాధన కొరకు జరుగుతున్న ఉద్యమం 50 రోజులు పూర్తి చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటు అని సాధన సమితి చైర్మన్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి అన్నారు ప్రజా ఆకాంక్షలకు ఉద్యమాలకు పుట్టినిల్లు లాంటి సూర్యాపేట కే అన్యాయం చేస్తే దేశ స్వతంత్ర ఉద్యమం,తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమ నాయకులు ధర్మభిక్షం, దీచీ రెడ్డి, మల్లు స్వరాజ్యం,చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య,మారోజు వీరన్నల స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు,స్వతంత్ర, తెలంగాణ ఉద్యమ పోరటానికి ఏ విధంగా శ్రమిశీచామో అదే తరహాలో రెట్టింపు ఉత్సహం తో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని అఖిల పక్ష నాయకులు ముక్తకంఠం తో ప్రతిఘటించారు.కార్యక్రమం లో సీనియర్ పొలిటికల్ లీడర్ పెద్దిరెడ్డి రాజా, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,ఎజీూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ ,దీ=ూ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,డా, రామ్మూర్తి యాదవ్, చల్లమళ్ళ నర్సింహా,నెమ్మదివెంకటేశ్వర్లు,మట్టపల్లి సైదులు, బూర వెంకటేశ్వర్లు,మండాది డేవిడ్ కుమార్,కొల్లు మధుసూదన్ రావు,రమణా



చారీ,భూపతి రాములు,అంగిరేకుల నాగార్జున బండారు రాజా,తూడి నర్సింహా రావు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,నేరెళ్ల మధు,కొత్తపల్లి శివ కుమార్,సలికంటి వీరేందర్,సిలివెరీ శభారి నాధ్,సట్టు నాగయ్యా, వనితక్క,తోట శ్యామ్ కుమార్, బొమ్మిడి లక్ష్మి నారాయణ, నెమ్మికల్ వెంకన్న, అనంతుల మధు, బాస్పంగు సునీల్,అమరవాది శ్రవణ్, కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# యువకుడు దారుణ హత్య భార్యాభర్తల మధ్య విభేదాలు కారణం

సందేశం టైమ్స్ ప్రతినిధి

నల్లగొండ జిల్లా కేంద్రంలోని చైతన్యపురిలో దారుణ హత్య ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న బంటు వెంకటేశ్వర్లు (37) అనే యువకుడు హత్య భార్యాభర్తల మధ్య కొన్ని రోజులుగా జరుగుతున్న గొడవలే కారణం. బామ్మర్దులే కళ్లల్లో కారం చల్లి హత్య చేసినట్లు స్థానికుల ఆరోపణ ఘటన స్థలానికి చేరుకున్న డీఎస్పీ శివరామిరెడ్డి హత్యకు సంబంధించిన వివరాలపై పోలీసుల విచారణ చేపట్టిన వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి అసలు ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు సమాచారం.

